## భూమి హక్కుల రికార్డుగా

# భూ భారతి

- చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి
- రోజుకు రెండు మండలాల్లో ఈ అవగాహన సదస్సులను చేపట్టాలి
- ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి



**జనగామ.నవభూమి ప్రతినిది ఏప్రియల్15** భూభారతి చట్టంపై అవగాహనసదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు అదేశించారు.మంగళవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపుకలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి కలెక్టర్ తహసీల్దార్లు ఎంపీఓలు,ఏఈఓలు,డిప్యూటీ తహసీల్దార్లు, డీపీఎంలు, ఏపీఎంలతో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సుల గురించి, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియ, ధాన్యం కొనుగోళ్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూసమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూభారతి నూతన ఆర్ఓఆర్(రికార్డ్ ఆఫ్రైట్స్)చట్టాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈచట్టం కింద హక్కుల రికార్డును రూపొందించడం భూమిపై హక్కులు సంక్రమించినప్పుడు ఆరికార్డ్లో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు భూభారతిలో.హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందుగా భూములసర్వే, మ్యాప్ తయారీ, గ్రామరెవెన్యూ రికార్డుల నిర్వహణ,భూసమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూభారతిలో కీలక అంశాలని వెల్లడించారు.ఈచట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం,మధ్యాహ్నంసమయంలో ఆరురోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు.

భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూభారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈసదస్సులో భాగ స్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించా లన్నారు.ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4,5,7ల గురించి, అలాగే ఏసమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈసదస్సులో అవగాహన కల్పించా లన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూములకు సంబంధించిన పహాణిలను ఆన్లైన్లోనే కాకుండా హార్డ్ కాపీలను కూడా అత్యంతజాగ్రత్తగా భద్రపరచాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.అలాగే జిల్లాలో ఇప్పటివరకు 162 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైనవెంటనే ఓపీఎంఎస్లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని అన్నారు.తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని,అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగినజాగ్రత్తలుతీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకో కుండా తేమశాతం రాగానే కాంటా పూర్తి చేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని,పౌరసరఫరా ల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు.అదే విధంగా ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు)పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని,కుటుంబంలోని వ్యక్తుల వివరాల నమోదు,తీసివేతలను పకడ్బందీగా చేపట్టాలని, ఈప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ఈగూగుల్ మీట్ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హతీరాం, డీసీఓ రాజేందర్ రెడ్డి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్,రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల, గ్రామీణాభివృద్ధి శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలంతలు,గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి






# నవభూమి

తెలంగాణ

అనుబంధం

16 ఏప్రిల్,2025 బుధవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in




# అధికారం కోల్పోయి

## అనాలోచిత వాఖ్యలు చెస్తున్న బిఆర్ఎస్

- బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు చిల్లరరాజకీయాలు మానుకోవాలి
- రైతుకుటుంబంతో చిల్లరరాజకీయం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్



**మంగపేట,ఏప్రిల్ 15(నవభూమి):** ఇటీవలే ప్రక్రుతి వైపరిత్యము వలన దురదృష్టవ శాత్తు కురిసిన వడగండ్ల వానకు మంగపేట మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన నర్సింహారావు అనే రైతు మరణించడం చాలా బాధాకారం అని ఓ గిరిజన రైతు మరణాన్ని కూడా నిస్సిగ్గుగా రాజకీయం చేస్తున్న బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మన్ బాబుకి కొంచమైన ఆలోచన ఉండాలని నరేందర్ అన్నారు. విలేకరుల సమావేశములో లక్ష్మణ్ బాబు ప్రభుత్వం పని తీరుపై మాట్లాడిన మాటలు సమంజసం కాదని అధికారం కోల్పోయి ఎం చేయాలో తెలియని పరిస్థితిలో ఎం మాట్లాడుతున్నామో అని తెలీకుండా ప్రవర్తిస్తున్న మీరు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలి నాడు వరి వేస్తే ఉరి అన్న మీకు నేడు వరివేస్తే సిరి అనే మాకు చాలా తేడా ఉంధని ఆ తేడా మీకు కనపడటము లేదా అని అన్నారు నాడు మిర్చి రైతులకు జైల్లో వేసిన మీకు నేడు మిర్చి రైతులకు విత్తనాలకు సబ్సిడీలు ఇస్తున్న మాకు చాలా తేడా ఉంది అది కనపడటము లేదా అని ఇద్దేవ చేశారు ఇదే ప్రకృతి వైపరీత్యం వలన నాడు ములుగు జిల్లా లో జరిగిన సంఘటనలు జరిగిన గత పధేల్లు మీరు అధికారం లో ఉన్నప్పుడు కనీసం హెలికాప్టర్ పంపితే బ్రతుకుతారని సీతక్క వేడుకున్న పంపకుండా వారి ప్రాణాలు పోవడానికి కారణమయిన మీరు అది మీరు చేసిన హత్యలుగా పరిగణిస్తారా? ఒప్పుకుంటారా..? యాలం నర్సింహారావు మరణించడం చాలా బాధాకారం అని కాని కాకుల మరి లక్ష్మణ్ బాబు చెప్పిన విదంగా అది ప్రభుత్వ హత్య ఎలా అవుద్దని నరేందర్ అన్నారు. వడగన్ల వాన వచ్చిన తెల్లారు జామునే మంత్రి సీతక్క ఆడేశాల మేరకు జిల్లా యంత్రాంగాన్ని పంపి పంట నష్టం వేసి పంట కోల్పోయినా ప్రతి ఒక్కరికి సహాయం పంట నష్టపరిహారం చేస్తామని మండల జిల్లా యంత్రాంగం, మంత్రి చెప్పిన విషయం నిజం కాదా అని అన్నారు. యాలం నర్సింహారావు హాస్పిటల్లో ఉండగా వారిని పరామర్శించి దైర్యం చెప్పి వారి అన్ని ఖర్చులు ప్రభుత్వమే అధికారికంగా బరిస్తుందని చెప్పి 20వేల ఆర్థిక సహాయం చేసిన మాట నిజం కాదా అని అన్నారు వారి మరణంతరం వారి కుటుంబానికి అంత్యక్రియలకు కొంత ఆర్థిక సహాయం చేసింది నిజం కాదా అని అన్నారు. ఇవన్నీ మీ కంటికి కనపడుతలేధు ఎంతసేపు మంత్రి పేరు కాంగ్రెస్ ప్రభుత్వం పేరు తీస్కొచి ఈ తీరుగ నైనా పబ్లిసిటీ కావాలని చేస్తున్న దుష్ప్రచారాలు అని ఇద్దేవ చేశారు.

ఇకనైనా ఈ నీచ శవ రాజకీయాలు మానుకుంటే మంచిదని లేదంటె ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమములో మండల ప్రదాకార్యదర్శులు చెట్టుపల్లి ,ముకుందం బాడిస ఆదినారాయణ,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజ్, నాగార్జున,గద్దల సాయి,కష్ప ముకుందాం,ఎడ్ల నరేష్,మద్దెల ప్రవీన్ మూగల చంటి,,ఎల్పి కిరణ్,శివ ప్రసాద్,కబ్బాక లక్ష్మణ్,మల్యాల నరేష్,బిలిపాటి నరేష్,గద్దల మురళి,బందు రాము,బిక్షపతి,నైనరపు రాజు,నూతలకంఠి రాజు,భూక్య కుమార్,చైతన్య,శేషు,సజయ్,గోపాల నరెష్,మహేష్, లంజపల్లి రమేష్,లాలేందర్,ప్రియాకుమార్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల అప్పగింత

### బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించిన కాటారం పోలీసులు



**కాటారం,ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసు స్టేషన్ పరిధి లో గల గారెపల్లి గ్రామానికి చెందిన కీసర నారాయణ,ఆత్మారి వెంకటస్వామి,కొత్తపల్లి గ్రామానికి చెందిన హత్కర్ ధూమ్ సింగ్,హన్మకొండ అక్కన్నపేట గ్రామానికి చెందిన చెల్పూర్ శర్మ, యామన్ పల్లి గ్రామానికి చెందిన బౌతు గణేష్, నస్తురుపల్లి గ్రామానికి చెందిన లెంకల మహేష్ ల మొబైల్ ఫోన్లు గత కొద్ది రోజుల క్రితం పోవడంతో వీరంతా కాటారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.పిర్యాదు దారులు ఇచ్చిన మొబైల్ పోన్ల వివరాల ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీస్ లు అనధి కాలంలోనే వెతికి పట్టుకొని మంగళవారం రోజున పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మ్యాక అభినవ్,రెండవ ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఆద్వర్యంలో బాధితులకు అప్పగించారు.త్వరితగతిన మొబైల్ లు పట్టుకుని బాధితులకు సేవలు అందించడంలో కాటారం పోలీస్ లు చురుకైన పాత్ర పోషించడంతో మండల ప్రజలు,వ్యాపారస్తులు అభినందనలు తెలియ జేశారు.

# జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి/మహాముత్తారం ఏప్రిల్15 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక కావడం జరిగింది. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా చిలువేరు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులుగా జి. శ్రీనివాస్ రెడ్డి,ఎం. దేవేంద్ర, బి.తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శిగా ఐత తిరుపతి లు ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులుగా ఇ.వీరేశం, ఎ.బొజ్జ నాయక్, ఎస్.వీరన్న, సిఎచ్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్స్ గా టి.సుదర్శనం, ఏ.జయ, పి.రమణ రెడ్డి, ఏ.లక్ష్మణ్ నాయక్, బి.ప్రభాకర్ రెడ్డి, జి.రవీందర్ రెడ్డి , సిఎచ్ సుదర్శన్, ఎం.వెంకటేశ్వర చారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా పి.దేవేందర్ రెడ్డి, సభ్యులుగా సిహెచ్ . మొండయ్య, ఎ.జయ ప్రకాష్ లు ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీని ఎన్నికల పరిశీలకులు మరియు డి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి ఎన్నికల అధికారి మరియు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబు దొర సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికల నిర్వహణ జరిగింది.

# నాడు ధూంధాంలో...నేడు సాంస్కృతిక సారధిలో గాయకురాలు సెగ్గం శిరీష



**భూపాలపల్లి/మహాముత్తారం ఏప్రిల్ 15 నవభూమి:** భూపాలపల్లి మండలం గడ్డిగానిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారిని, గాయకురాలు సెగ్గం శిరీష నాడు ధూంధాం ప్రోగ్రాంలో.. నేడు సాంస్కృతిక సారధిలో పాటలు పాడుతూ కళా రంగంలో తనదైన పాత్ర నిర్వహిస్తున్నారు. చిన్న వయసు నుండి తనకు గానం అంటే ప్రాణం, తండ్రి ప్రోత్సాహంతో చిన్నతనం నుండి అన్ని రంగాల కార్యక్రమాలలో పాటలు పాడుతూ రాణిస్తున్నారు. 2006 నుండి మొదలుకొని నేటి వరకు శిరీష తనదైన శైలిలో పాటలు పాడుతూ తెలంగాణ ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుంది. తెలంగాణ ఉద్యమాలలో సైతం కాలుకి గజ్జ కట్టి భుజంపై గొంగడి వేసి జై తెలంగాణ అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనకు కృషి చేయడం జరిగింది. పోరు తెలంగాణ, దండకారణ్యం, జై బోలో తెలంగాణ సినిమాలలో సైతం నటించి తెలంగాణ ప్రజలు ఉద్యమానికి సిద్ధమయ్యేలా తన వంతు పాత్ర పోషించడం జరిగింది. ప్రస్తుతం శిరీష జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారదీ టీం లీడర్‌గా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ గ్రామీణ ప్రాంత యువతీ యువకులకు ఆదర్శంగా నిలుస్తుంది.

## ఇతర పంటలతో పోలిస్తే

# పామ్ ఆయిల్ భేష్

- త్వరలోనే పామ్ ఆయిల్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తాం కేఎన్ బయో సైన్స్ ఎండి సుధా రెడ్డి
- ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది
- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ



**మంగపేట ఏప్రిల్ 15(నవభూమి):** మంగపేట మండలంలోని నరసింహసాగర్ పామాయిల్ క్షేత్ర సమీపంలో కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు అనసూయ, కే ఎన్ బయోసెన్స్ ఎండి సుధారెడ్డి హాజరై రైతులకు అవగాహన కల్పించారు ముందుగా పామాయిల్ తోటలో రైతులతోకలిసి క్షేత్ర పర్యటన చేసి శాస్త్రవేత్త రాజశేఖర్ రెడ్డి రైతులకు పలు చూచనలు చేశారు. ఎంత వయసులో గెలలు కత్తిరించాలి ఒక్కకు సరిపడినంత నీరు అందించకపోతే వచ్చేటువంటి లోపాలు మరియు పోషకాల యాజమాన్య పద్ధతులపై ఆయన రైతులకు సవివరంగా వివరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు అనసూయ మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు పెద్ద ఎత్తున ప్రోత్సహకం అందిస్తుందని చిత్ర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగు అనేది బేస్ అన్నారు. అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకొని రైతుకు లాభం చేకూర్చే పంట కావున ప్రస్తుతం సాగు రైతులు మెలకువలు పాటించి దిగుబడి పొందినట్లయితే తద్వారా ఇతర రైతులు సైతం ఇటువైపే మొగ్గుచూపుతారన్నారు. ములుగు జిల్లాలో ఆయిల్ ఫామ్ లీడింగ్ కంపెనీ ఐన కే ఎన్ బయోసైన్స్ యజమాని సుధారెడ్డి మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగులో రైతులు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతోనే మొక్కను పెంచాలన్నారు. ఎక్కువ ఎకరాలలో పామాయిల్ సాగయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా ఫ్యాక్టరీ త్వరగా నెలకొల్పడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం హార్వెస్టింగ్ కి వచ్చిన గెలలను తామే కొంటామని అందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతన చేయనున్నట్లు వివరించారు అనేక రకాల వ్యవసాయ పనిముట్లను సైతం తాము రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యానవన శాఖ అధికారిని కోపిరి లావణ్య, కంపెనీ డైరెక్టర్ కుషల్ రెడ్డి,మేనేజర్ హేమంత్ రెడ్డి,కంపెనీ ప్రతినిధులు సాంబశివరావు అఖిల్,అనీరుద్ రైతులు ఆచంట శ్రీనివాస్,ఎట్టి పాపారావు, గంట సుబ్బారావు,ఆచంట రమేష్, ఈడుపుగంటి దేవేందర్, కడారి శ్రీను,దాట్ల శివాజీ రాజు, శ్రీరామ్ రామ్మోహన్,బాదావత్ నర్సయ్య, ఆచంట ప్రణయ్,మల్లేశం,సరెడ్డి వేణుగోపాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# బాలంతలు,గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- గర్భిణీ స్త్రీలకు సీమంతాలు,పిల్లలకు అన్న ప్రాసన,అక్షర అభ్యాసాలు
- గర్భిణీలకు అవగాహన కల్పించిన ఐసిడిఓ సిపిడిఓ రాధిక
- అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో పోషణ పక్వాడ వారోత్సవాలు

**కాటారం,ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మంగళ వారం రోజున ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక మేడం అధ్యక్షతన పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పిల్లలకు,గర్భిణీ మహిళలకు,బాలింతలకు పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.అనంతరం సమావేశం నిర్వహించి పరిశుభ్రత పై గర్భవతులకు,బాలంతలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.గర్భవతు ల యొక్క బరువు,మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను,2 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ,గర్భిణీ స్త్రీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్ల పై అవగాహన కల్పించారు.2 సంవత్సరం ల లోపు పిల్లలకు 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని,ఆ వయసులో పిల్లలకు ఏది నేర్పించిన త్వరగా వస్తుందని తల్లిదండ్రులకు సూచించారు.ఇన్ ఫెక్షన్ రాకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని,అదే విధంగా వంట పాత్రలు,ఆహారం తీసుకునే పాత్రలు,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని,హ్యాండ్ వాష్ చేసు కోవాలని తెలియ జేసారు.కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ గురించి తెలియజేసారు.ఈ సంధర్భంగా ఐదుగురు గర్భిణీ స్త్రీలకు సీమంతాలు,ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన,మూడు సంవత్సరాలు నిండిన పిల్లల కు అక్షరాభ్యాసం నిర్వహించారు.అతిథులందరికి రక్త హీనత గురించి,గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,ఐరన్,కాల్సియం మాత్రల ప్రాముఖ్యత గురించి,ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు,పాలు,గ్రుడ్లు తినడం వలన పొందే లాభాల గురించి క్లుప్తంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక,కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి, గంగారం,కాటారం సెక్టార్ల అంగన్వాడీ టీచర్లు, మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక,సిఎచ్ఓ నిర్మల,ఎన్జిఓ కోఆర్డినేటర్ సమ్మయ్య,పోషణ అభియాన్ స్వప్న,సూపర్ వైజర్లు వీణ,శివరాణి, భాగ్యలక్ష్మి,నాగరాణి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు,గ్రూప్ సభ్యులు,కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.





# అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

### జూన్ 10 నుంచి 18 వరకు ర్యాలీ

### వాయుసేన ప్రకటన

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 15, నవభూమి ప్రతినిధి :** భారత వాయుసేనలో అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) పోస్టులకు అర్హులైన అవివాహిత పురుషులు, మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భారత వైమానిక దళ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు గుర్తింపు పొందిన బోర్డు నుండి మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన అర్హతను కలిగి ఉండాలి. అభ్యర్థులు భారతీయ శాస్త్రీయ వాయిద్యాలలో ఏదైనా ఒక వాయిద్యంలో ప్రావీణ్యంతోపాటు, మ్యూజిక్ అనుభవ ధృవీకరణ పత్రం, వైద్య పరికరాలు వాయించడంలో నైపుణ్యం కలిగి ఉండాలి. శారీరక ప్రమాణాల్లో పురుష అభ్యర్థులకు కనీస ఎత్తు 162 సెం.మీ., మహిళలకు 152 సెం.మీ.గా ఉండాలి. 2005 జనవరి 1 నుండి 2008 జూలై 1 మధ్య జన్మించినవారు అర్హులు. ఎంపికైన అభ్యర్థులకు మొదటి ఏడాది రూ. 30,000, రెండో ఏడాది రూ. 33,000, మూడో ఏడాది రూ. 36,500, నాలుగో ఏడాది రూ. 40,000 వరకు జీతం ఉంటుంది. ఎంపిక ప్రక్రియలో మ్యూజికల్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ఇంగ్లిష్ పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్ష, వైద్య పరీక్ష, పత్రాల పరిశీలన నిర్వహిస్తారు. దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 21 నుండి 25 వరకు కొనసాగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు అగ్నిపథ్ వాయు వెబ్‌సైట్ (https://agnipathvayu.cdac.in/AV/) ద్వారా రూ. 100 రిజిస్ట్రేషన్ ఫీజుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులు జూన్ 10 నుండి 18 వరకు జరిగే ర్యాలీలో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ ర్యాలీలు 2 ఏ ఎస్ సీ/ఓ రేస్ కోర్స్ క్యాంప్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, న్యూ ఢిల్లీ మరియు నెం. 1 కబ్బన్ రోడ్, బెంగుళూరు (కర్ణాటక)లో నిర్వహించబడతాయి.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు మెడల్ అందుకున్న మొగుళ్లపల్లి ఎంపీవో సుభాష్ చంద్రబోస్

**భూపాలపల్లి, ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న యు. సుభాష్ చంద్రబోస్ గిన్నిస్ వరల్డ్ రికార్డు మెడల్ సాధించారు. సంగీతంలో కీ బోర్డు ద్వారా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ బృందంతో డైరెక్టర్ ఆగస్టెన్ ప్రోత్సాహంతో ఈ రికార్డు సాధించారు. సంగీతం అంటే ఆయనకున్న మక్కువ కి హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా పాస్టర్ ఆగస్టెన్ వారి ప్రోత్సాహం తోడవడంతో ఆయన ఈ రికార్డు సాధించానని అన్నారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో కీబోర్డు వాయిస్తున్న సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ఏడాది పాటు ఆన్లైన్లో శిక్షణ ఇచ్చి 01 డిసెంబర్ 2024 న ఈ ఈవెంట్ జరగగా తేదీ: 14/04/2025 సోమవారం రోజున హైదరాబాదు లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతి నిధుల సమక్షంలో అగస్టెన్ గారి చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు. మెడల్ సాధించడం పట్ల సుభాష్ చంద్రబోస్ హర్షం వ్యక్తం చేశాడు. మెడల్ సంపాదించుకున్న సుభాష్ చంద్రబోస్ ను పలువురు ప్రశంసించారు.




### హమాలీ కార్మికుల సంక్షేమానికి

# రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతాం

- మే20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వంగూరి.రాములు

**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్15** తెలంగాణ రాష్ట్రంలో హామాలి కార్మికుల సంక్షేమంపై సామాజిక భద్రత హామాలి ఫెడరేషన్ వెల్ఫేర్ బోర్డు సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని ఆల్ హామాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు తెలిపారు. ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా విస్తృత సమావేశం మంగళవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో రాపర్తి రాజు అధ్యక్షతన జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా వంగూరు రాములు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది వివిధ విభాగాలలో హామాలి కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు వీరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి సామాజిక భద్రత సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో హామాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దీనికోసం హమాలి కార్మికులందరు ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు యాజ మాన్యాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందన్నారు. ఈలేబర్ కోడులు కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తాయని ఈకార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం మే20వన దేశంలో ఉన్న 11 కేంద్ర కార్మిక సంఘాలు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని హామాలి కార్మికులందరూ పాల్గొనాలని కోరారు గ్రామీణ ప్రాంతం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేసే హామాలి కార్మికులకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే హమాలీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం క్వింటన్కు60 రూపాయలు నిర్ణయించి నప్పటికీ అమలు జరగడం లేదని జిల్లా వ్యాప్తంగా ఒకే రేటు అమలు చేయాలని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన హమాలి రేట్ల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు ప్రధానంగా హమారీ కార్మికులు బస్తాలు లోటు




చేసిన తర్వాత వాహనానికి గంటన్నర పైగా తాడు కడుతున్నారని వారి శ్రమవృధా అవుతుందని బస్తకు రెండు రూపాయలు చొప్పున చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు ఇల్లు లేని హామాలి కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని హామాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలపరిష్కార కోసం జిల్లా కలెక్టరేట్ల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈకార్యక్రమంలో ఆల్ హామాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్రకార్యదర్శి యాటల సోమన్న సిఐటియు జిల్లాకార్యదర్శి సుంచు విజేందర్ సిఐటి జిల్లా కోశాధికారి అన్నెబోయిన రాజు తాండ్ర ఆనందం హమాలి యూనియన్ జిల్లా మండలాల నాయకులు సుంకు రాజు గజ్వేల్ రమేష్ బి భాస్కర్ పోతం మధు మంగ నరసింహ కరికే సురేష్ మడికొండ సిద్ధిరాములు కొత్తపల్లి కనకయ్య పి. మల్లయ్య పి కనకయ్య కర్రే నరసింహులు పెద్ద బోయిన శ్రీను చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సమర్ధ వంతంగా నిర్వహించాలి

- సెంటర్ నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్15** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో ఉండరాదు అన్నారు. రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రిజిస్టర్లో నమోదు చేస్తూ ప్రతిరోజుతేమశాతంనమోదుచేయాలన్నారుతేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించా లన్నారు. నిత్యం



అధికారులందరూ అప్ర మత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలన్నారు. అదరపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారి సరస్వతి, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం , ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

# ఐత సంపత్‌కు దళిత రత్న అవార్డు

**రాయపర్తి ఏప్రిల్ 15 (నవభూమి ):**రాయపర్తి మండలం కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్ దళిత రత్న అవార్డును అందుకున్నారు.

హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది.

ఈ దళిత రత్న అవార్డును అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాయపర్తి మండల ప్రజలు ఐత సంపత్ ను అభినందించడం జరిగింది



## బస్సు షెల్టర్ కోసం రూ.5 లక్షల నిధులు మంజూరు

**మహాముత్తారం ఏప్రిల్ 15 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో బస్సు షెల్టర్ కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు పంచాయతీరాజ్ డిఇ శేషగిరిరావు తెలిపారు. మారుమూల మహాముత్తారం మండల ప్రజలు బస్టాండు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసిందే, అయితే ఈ విషయంపై ఎంపీడీవో మరియు పంచాయతీరాజ్ డిఈ గారిని వివరణ కోరగా మండల కేంద్రంలో బస్సు షెల్టర్ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని స్థల సేకరణ జరుగుతుందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. ప్రభుత్వం బస్సు షెల్టర్ మంజూరు చేసినందుకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎల్పీ సమావేశంలో సీఎం,మంత్రులతో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 15** హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని నోవోటెల్‌లో సీఎల్పీ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్గ విస్తరణ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పథకం, ఎస్సీ వర్గీకరణ వంటి పలు అనేక కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఈ సమావేశంలో చర్చించారు.

## తాటికొండ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి ఏప్రిల్ 15** మండలంలోని తాటికొండ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్షంలో భాగంగా సామ్ మామ్ పిల్లల గృహసంధర్శనతో తీవ్ర లోప పోషణ పిల్లలను ముందస్తుగా ఎన్ఆర్సి కి పంపించడం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ పోషణ పక్షంలో భాగంగా సామ్ మామ్ పిల్లల చెవులు తీయడం, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, ఏడు నుండి మూడు సంవత్స రాల పిల్లలకు బాలామృతం ఇచ్చి 15 రోజులకు ఒక సారి బరువు పెరిగినారా లేదా చూసి వారి తల్లులకు బాల బాలామృతం తినిపించేలా చేయడం జరుగుతుందన్నారు. గృహ సందర్శన చేసి పిల్లల బరువు పెరిగే లాగా కౌన్సిలింగ్ ఇచ్చి తీవ్రలోప పోసిన ఉన్న పిల్లలను గుర్తించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, ధనలక్ష్మి, సులోచన, అరుణా దేవి, ఏఎన్ఎం ఎలీషా, ఆశ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## నేడు పదవి విరమణ పొందుతున్న ఎంఈఓ పాశం సంజీవరెడ్డి గారికి హార్దిక శుభాకాంక్షలు



**మహాముత్తారం ఏప్రిల్15 నవభూమి:** మహాముత్తారం మండలంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించి విద్యాభివృద్ధికి కృషిచేసిన సేవ భావం కలిగిన అధికారి, స్నేహశీలి, మృదుస్వభావి మహాముత్తారం ఎంఈఓ పాశం సంజీవరెడ్డి నేడు రిటైర్డ్ అవుతున్న సందర్భంగా వారికి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన ఉపాధ్యాయులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అంకిత భావంతో మూడున్నర దశాబ్దాల కాలం పాటు పనిచేసి అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు వారి జీవితంలో జ్ఞాన జ్యోతులు వెలిగించారన్నారు. సమాజ నిర్మాణంలో, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, వృత్తినిబద్ధతతో నవ సమాజ నిర్మాణంలో తన వంతు కృషిచేసి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన పాశం సంజీవరెడ్డి సేవలు మరువలేని వన్నారు. మండల విద్యాశాఖ అధికారిగా పదవి విరమణ పొందుతున్న శుభ సందర్భంగా వారికివే హార్ధిక శుభాకాంక్షలు అని తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మహాముత్తారం డిటిఎఫ్ మండల అధ్యక్షులు జాటోత్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,కాటారం డిటిఎఫ్ మండల అధ్యక్షుడు రాజేశం, ప్రధాన కార్యదర్శి బానోతు రాజు నాయక్, ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్, డిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి, మహాముత్తారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లావుడియా ప్రకాష్, హట్కర్ దేవ్ సింగ్, చేరి ప్రభాకర్, డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ భూక్య మంజుల సంయుక్త ప్రకటనలో ఎంఈఓ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్‌ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 15** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గర్వందుల మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జోగు గోపి గర్వంధుల మల్లేశ్ లు పాల్గొని మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పై మాట్లాడే నైతిక హక్కు అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు అని హెచ్చరించారు. రాజకీయ పబ్బం కోసం, ఎంతకూ అయిన భరీ తెగించే విలువలు లేని వ్యక్తులని అని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా నాయకులు లాకావత్ సురేష్ నాయక్,లాకావత్ వెంకట్ నాయక్,పందిబోయిన శ్రావణ్ ముదిరాజ్,లాకావత్ నాగరాజ్ సంపత్ రెడ్డి,శంకర్ నాయక్ గ్యార సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభకు కదం తొక్కాలి

**హసన్‌పర్తి, నవభూమి** : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు కార్యకర్తలు కదంతొక్కాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావాలని, ఊరూవాడా కదిలిరావాలన్నారు. సోమవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌తో పాటు హనుమకొండ చింతగట్టులోని బీజీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన గ్రేటర్ వరంగల్ 55, 56, 65 డివిజన్ల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాల్లో ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఛలో వరంగల్ పిలుపును నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా గ్రామాల్లో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం ర్యాలీగా తరలిరావాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి 20 వేల మంది హాజరవుతారని అనుకుంటున్నప్పటికీ ఆ సంఖ్య పెరుగుతుందన్నారు. ఇక దేవరుప్పుల మండలం నుంచి 5 వేల మంది తరలివస్తారని శ్రేణులే చెబుతున్నారని అన్నారు. ఈ సభతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో తెలిసిపోతుందని, ఇప్పటికే అనేక సర్వేల్లో ఆ పార్టీ అట్టడుగులో ఉండగా, పాలకుర్తిలో బీఆర్ఎస్ హవా నడుస్తున్నదన్నారు. పాలకుర్తిలోఎక్కడ చూసినా కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలవుతున్నా అభివృద్ధి శూన్యమన్నారు. బీఆర్ఎస్ పాలనలో వేగంగా అభివృద్ధి తెలంగాణ సాధించిన కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో ఇక్కడి అవసరాలు తెలిసిన వ్యక్తిగా రైతులకు సా గు నీరు, కరెంటు, ప్రజలకు మిషన్ భగీరథతో తాగు నీరు, మిషన్ కాకతీయతో చెరువు ల మరమ్మతు చేపట్టడంతో పాటు అనేక జలాశయాలు నిర్మించారన్నారు. విద్య, ఉపాధి కల్పనతో పాటు అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలతో అన్నదాత కుటుంబాలు సుభిక్షంగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సీఎం రే వంత్‌రెడ్డి 16 నెలల పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రజతోత్సవ సభ అనంతరం పార్టీలో నూతనోత్సాహం వస్తుందని, కొత్త సభ్యత్వాలు తీసుకోవడంతో పాటు, పార్టీ అన్ని విభాగాల్లో నూతన కమిటీలు వేస్తారని ఎర్రబెల్లి పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నా యకులు పల్లా సుందరరాంరెడ్డి, వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, ఏల సుందర్, బస్వ మల్లేశ్, కారుపోతుల భిక్షపతి, ధరావత్ రాసింగ్, చింత రవి, గాంధీనాయక్, ఈదునూరి నర్సింహారెడ్డి, కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, మైదం జోగేశ్వర్, కోతి ప్రవీణ్, వంగ అర్జున్, అంతోజు కృష్ణమూర్తి, కుతాటి నర్సింహులు, 65వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ దివ్యరాణీరాజునాయక్, పలు డివిజన్ల అధ్యక్షులు భూక్యా సాంబయ్యనాయక్, అటికం రవీందర్, నాయకులు భూపాల్, పాడి మల్లారెడ్డి, విక్టర్‌బాబు, సూరం వాసుదేవరెడ్డి, శంకర్, శ్రీనివాస్, లక్ష్మణ్, మైఖేల్ రాజు, నాగరాజు పాల్గొన్నారు.



# గబ్బేట బాబుకు దళిత రత్న అవార్డు



**రాయపర్తి ఏప్రిల్ 15 (నవభూమి ):**రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ప్రజా సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు గబ్బెట బాబు రావు దళిత రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ దళిత రత్న అవార్డును అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాయపర్తి మండల ప్రజలు గబ్బెట బాబును అభినందించడం జరిగింది

# బీఆర్ఎస్ సభతో బీజేపీ, కాంగ్రెస్‌లకు వణుకు పుట్టాలి

**శాయంపేట, నవభూమి :** ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్, బీజేపీలకు వణుకు పుట్టాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సభ విజయవంతానికి హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మాందారిపేట నుంచి హుస్సేన్‌పల్లి వరకు బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ అసత్య ప్రచారాలు, అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ పార్టీ మాటల్లోనే తప్ప చేతల్లో లేదని ప్రజలు తెలుసుకున్నారన్నారు.మళ్లీ కేసీఆర్ వస్తే తప్ప తమకు మేలు జరగదన్న భావన ప్రజల్లో ఉన్నదన్నారు. పేగులు తీసి మెడలో వేసుకుంటా, తొక్కుకుంటూ పోతా, కనుగుడ్లు పీకేస్తా అంటూ రేవంత్‌రెడ్డి వీధిరౌడీలా మాట్లాడి స్థాయిని దిగజార్చుకుంటున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఇలాంటి వ్యక్తా మన సీఎం అంటూ ప్రజలు, మేధావులు అసహ్యించుకుంటున్నారన్నారు. తెలంగాణ సమాజం అంతా కేసీఆర్‌తోనే ఉన్నదని రేవంత్‌కు, నరేంద్రమోదీకి హెచ్చరికలా సభ ఉంటుందని చెప్పారు. వంద ప్రశ్నలకు ఒక్క సమాధానం చెప్పేలా రజతోత్సవ సభ నిర్వహిస్తామని చెప్పారు. కాంగ్రెస్‌లో మంత్రి పదవులపై ఆ పార్టీలోనే రగడ మొదలైందన్నారు. అధికారం పోగానే పార్టీ మారిన నాయకులు పోయినా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఎన్నికల్లో తమదే విజయమన్నారు. రజోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**బచ్చన్నపేట నవభూమి :** బచ్చన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొమ్మెన ఆంజనేయులు గౌడ్ తండ్రి బొమ్మెన గణపతి గౌడ్ ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్ , సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, ఎండీ అజీమ్, బొడిగం గోవర్ధన్ రెడ్డి, కక్కెర్ల విజయ్, కుకుడాల పుల్లయ్య, తప్పెట్ల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో విషాదం.. బాలుడి ప్రాణం తీసిన టిప్పర్



**దుగ్గొండి నవభూమి :** కిరాణా షాపుకు వెళ్లిన బాలుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన చెన్నారావుపేట మండలం పుల్లయ్యగూడ తండా వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుల్లయ్యగూడ తండాకు చెందిన భూక్య జ్యోతి, వెంకన్న దంపతుల కుమారుడు అనిల్(10) గూడూరు మండలం అయోధ్యపురం ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు.మంగళవారం పాఠశాల ముగిసిన తర్వాత ఇంటికి వచ్చిన బాలుడు రోడ్డు పక్కనే ఉన్న కిరాణా షాపుకు వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా గూడూరు నుంచి నెక్కొండవైపు వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనిల్ మృతితో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎల్లమ్మ గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేత

**బచ్చన్నపేట నవభూమి :** పడమటికేశవపూర్ గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి రూ.50 వేల విరాళాన్ని మంగళవారం సామజిక సేవ కార్యకర్త జంగిటి విద్యనాథ్ అందించారు. గ్రామంలోని పేదలను ఆదుకోవడంలో ముందుంటానని అన్నారు. అదే విధంగా గ్రామీణ ఆరాధ్య దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.సంఘం సభ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. సంఘటితంగా సమన్వయంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, చల్ల సంతోష్ రెడ్డి, నరసింహ యాదవ్, అయిలయ్య గౌడ్, మల్లయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, ప్రసాద్ గౌడ్, రమేష్ గౌడ్, హరి గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘ ప్రతినిధులు విద్యనాథ్‌ను శాలువాతో సత్కరించారు.



# ఎల్ఎల్‌బీ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి



**హనుమకొండ నవభూమి** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎల్ఎల్‌బీ 3, 5 సంవత్సరాల కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులకు వెంటనే అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒకే ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు మొత్తం ఏడాది వృథా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఉస్మానియా, శాతవాహన విశ్వవిద్యాలయాలు ఇప్పటికే లా కోర్సులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం యూజీ కోర్సులకు (బీఏ, బీకాం) ఇప్పటికే ఇలాంటి పరీక్షలు ప్రకటించిందన్నారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనివ వెంటనే అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరిక్షలు నిర్వహించాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో విద్యార్థులు సత్యనారాయణ రెడ్డి ఎర్ర, సుధాకర్ గాదె, గౌరీశంకర్, కృష్ణ చైతన్య, నిజాముద్దీన్, గజ్జి దయాకర్, అభిలాష్, సుష్మా, పవన్, శ్రవణ్ ఉన్నారు.

# పదో తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**భీమదేవరపల్లి, నవభూమి :** మండలంలోని ముల్కనూరు స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో మంగళవారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి(1998–99) చదువుకున్న రోజుల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తప్పు చేస్తే దండించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి బుక్కు కొనుక్కో అంటూ తమను క్రమశిక్షణకు మారుపేరుగా మార్చిన ప్రతి గురువుకు పేరు పేరునా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తరగతి గదుల్లో ఆడిన ఆటలు, పాటలు, ఆకతాయితనంతో చేసిన చిలిపి చేష్టలను గూర్చి సరదాగా మాట్లాడుకున్నారు.ఇక్కడనే పుట్టి ఎక్కడెక్కడో స్థిరపడిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించుకున్నారు. కష్టం వస్తే తోబుట్టువులుగా మేము ఉన్నామని చిన్ననాటి స్నేహితురాల్లకు భరోసా ఇచ్చారు. మీ ఇంట్లో పండుగలు జరిగితే పిలవకున్న పరవాలేదు కానీ కష్టం వస్తే అన్నయ్య అని పిలవండి అండగా నిలబడతాం అంటూ ఒకరినొకరు కన్నీళ్లు పెట్టుకున్నారు. బరువెక్కిన హృదయాలతో చిన్ననాటి స్నేహితులు నిష్క్రమించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణమూర్తి, నాగేశ్వర్, రాజన్న, చంద్రయ్య, మహిపాల్, చిన్ననాటి స్నేహితులు మాడుగుల నవీన్ కుమార్, ప్రసాద్, భైరీ రాంబాబు, శంకరాచారి, రజనీకాంత్, ప్రేమ్ సాగర్, శ్రావణ్, అనిత, మూల రాధిక, సంధ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

